బీఆర్ఎస్‌తోనే మాదిగలకు న్యాయం

బీఆర్ఎస్ నేత నాగభూషణం

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 13 : వరంగల్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ ఎం.సుధీర్‌కుమార్ మాదిగను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించడంపై ఉద్యమకారుడు, బన్సీలాల్‌పేట్ నాయకుడు నాగభూషణం హర్షం వ్యక్తం చేశారు. మాదిగలకు న్యాయం కేవలం బీఆర్ఎస్‌తోనే లభిస్తుందని మరోసారి ఆయన రుజువు చేశారని అన్నారు. మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వని అధికార కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని, దళితుల్లో అధిక సంఖ్యలో ఉన్న మాదిగల సత్తే ఏంటో ఈ లోకసభ ఎన్నికల్లో చూపిస్తామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఓడించి, తెలంగాణ ఉద్యమకారుడైన హనుమకొండ జెడ్‌పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్ విజయం సాధిస్తారని అన్నారు.

శ్రీ రామనవమి ఏర్పాట్లపై సమీక్ష ..

కంటోన్మెంట్, ఏప్రిల్ 13 : శ్రీరామనవమి సందర్భంగా 6వ వార్డులోని శివ పంచాయతన హనుమాన్ దేవాలయానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. ఈ మేరకు శనివారం శ్రీరామనవమి ఏర్పాట్లపై ఆలయ కమిటీ సభ్యులతో ప్రతాప్ సమీక్షించారు.

ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి..

- అంకితభావంతో పనిచేస్తే గెలుపు మనదే..
- కాంగ్రెస్, బీజేపీల వైఫల్యాలను ఎండగట్టాలి..
- బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి

బోయిన్‌పల్లిలో జరిగిన ఆరో వార్డు ముఖ్య నేతల సమావేశంలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి

ముఖ్య నేతల సమావేశంలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, తదితరులు

కంటోన్మెంట్, ఏప్రిల్ 13 : రానున్న కంటోన్మెంట్ ఉప ఎన్నిక, మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని..నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేస్తే గెలుపు మనదేనని బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. బోయిన్‌పల్లిలోని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆరో వార్డుకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశంలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డిలతో కలిసి రావుల పాల్గొని మాట్లాడారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నిక, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కంటోన్మెంట్ అభ్యర్థిగా నివేదిత గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి పట్టుగొమ్మలని, ప్రతి వార్డులో ప్రతిరోజు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని, ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. పార్టీని వీడే అవకాశవాదులతో ఎలాంటి నష్టం లేదని, వారిని మళ్లీ పార్టీలోకి తీసుకునేది లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి పట్టుందని, ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేస్తే విజయం తథ్యమని స్పష్టం చేశారు. ప్రజలు బీఆర్ఎస్‌ను విశ్వసిస్తున్నారని, మనం చేయాల్సిందల్లా ప్రతి ఓటరును కలిసి కేసీఆర్ సర్కారు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించడమేనన్నారు. కాంగ్రెస్ 420 హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందని, ఇప్పటి వరకు ఏ ఒక్క పథకాన్ని సంపూర్ణంగా అమలు చేసింది లేదన్నారు. సమావేశంలో బోర్డు మాజీ సభ్యులు పాండుయాదవ్, నేతలు విద్యావతి, ధీనానాథ్, గోవింద్, భారీ ఎత్తున మహిళా నాయకులు పాల్గొన్నారు.

నేషనల్ ఫైర్ సర్వీస్ వీక్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఓయూ వీసీ, ప్రొఫెసర్ రవీందర్, అగ్నిమాపక శాఖ అధికారులు

అగ్నిమాపక సిబ్బంది ధైర్యసహాసాలను గుర్తించాలి

ఓయూ వీసీ, ప్రొఫెసర్ రవీందర్

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 13: అగ్నిమాపక సిబ్బంది ధైర్య సహాసాలను ప్రతిఒక్కరూ గుర్తించాలని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, ప్రొఫెసర్ రవీందర్ అన్నారు. జాతీయ అగ్నిమాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నేషనల్ ఫైర్ సర్వీస్ వీక్ పేరుతో వారంరోజుల పాటు అగ్నిప్రమాదాలు, భద్రత పట్ల ప్రజల్లో అవగాహన కల్పించనున్నారు. దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ఓయూ వీసీ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాల్లో వర్సిటీ పరిధిలోని అన్ని విద్యాసంస్థలు, విద్యార్థులను భాగస్వాములను చేస్తామని అన్నారు. అగ్నిప్రమాదాలు, వాటి నివారణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. జిల్లా అగ్నిమాపక అధికారి మధుసూదన్‌రావు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బందికి దేశంలోని అన్ని అగ్నిమాపక కేంద్రాల వద్ద నివాళులర్పించనున్నట్లు తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, పార్కులు, పాఠశాలలు, సినిమా థియేటర్లు, ఫంక్షన్ హాళ్లలో మాక్ డ్రిల్ నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎఫ్‌వోలు సురేశ్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, ఎస్ఎఫ్‌వో రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

400 కేజీల రేషన్ బియ్యం పట్టివేత

అమీర్‌పేట్, ఏప్రిల్ 13 : కిరాణా దుకాణం నిర్వహిస్తున్న ఓ వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిలువ చేసిన 400 కేజీల రేషన్ బియ్యాన్ని బాలానగర్ ఎస్‌వోటీ బృందం, సనత్‌నగర్ పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు శనివారం ఉదయం మోతీనగర్‌లో కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తున్న ఓం ప్రకాష్ నివాసముంటున్న అవంతినగర్‌లోని ఇంట్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వెలుగు చూసిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, ఓం ప్రకాష్‌ను అదుపులోకి తీసుకున్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన..

బొల్లారం, ఏప్రిల్ 13 : జనహిత సేవాట్రస్ట్, కిమ్స్ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో బొల్లారం గంగపుత్ర సంఘంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శివ కుమార్, ఉజ్వల్ సింగ్, శీతల్, రుజిత సింగ్, విక్రమ్, సంఘం అధ్యక్షుడు యోగేందర్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి జయరాజు, మహిళా ఉపాధ్యక్షురాలు స్వరూప, కమిటీ సభ్యులు, భారత్ వికాస్ పరిషత్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

'పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ఎంపికైన మాకు న్యాయం చేయండి'

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 13: తెలంగాణ రాష్ట్రంలో 2022లో జరిగిన పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ఎంపికై ఆర్డర్ కాపీలు అందని తమకు న్యాయం చేయాలని పలువురు అభ్యర్థులు ప్రొఫెసర్ కోదండరాం, ఎంపీ ఆర్.కృష్ణయ్యలను కోరారు. ఈ మేరకు వారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భర్తీ ప్రక్రియలో ఎంపికైన సుమారు 170 మందికి ఆర్డర్ కాపీలు ఇవ్వలేదని అన్నారు. తమపై మోపబడిన తప్పుడు కేసుల్లో న్యాయస్థానాలు తమను నిర్దోషులుగా పేర్కొన్నందున అవగాహనా లోపంతో ఆ కేసుల వివరాలను దరఖాస్తులో వెల్లడించలేదని అన్నారు. ఎస్‌బీ విచారణలో న్యాయస్థానం తీర్పు కాపీలను సమర్పించినప్పటికీ తమకు ఆర్డర్ కాపీలు ఇవ్వడంలేదని వాపోయారు. దీంతో తమ కుటుంబస భ్యులు అయోమయానికి గురవుతున్నాయని చెప్పారు. ఉద్యోగం కోసం ఎంతో కష్టపడ్డామని తమకు న్యాయం చేయాలని కోరారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

బేగంపేట్, ఏప్రిల్ 13: : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర సూచించారు. ఈ మేరకు శనివారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని ఓల్డ్ గ్యాస్‌మండి ప్రాంతంలో ఓటర్లకు ఓటరు స్లిప్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ' ఏర్పాటు

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 13 : విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాల సర్వతోముఖాభివృద్ధి కోసం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ'లను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని భోలక్‌పూర్‌లోని మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం మల్లికార్జున్ రెడ్డి అన్నారు. శనివారం నూతన కమిటీ ఏర్పాటు కోసం విద్యార్థుల తల్లుల కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ' చైర్ పర్సన్‌గా మహిళా సంఘాల సమాఖ్య నాయకురాలు సంధ్య, మెంబర్ కన్వీనర్‌గా హెచ్ఎం మల్లికార్జున్‌రెడ్డిని, ప్రతి తరగతి నుంచి ముగ్గురు చొప్పున 21 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. మహిళా శక్తిని ఉపయోగించి పాఠశాలల్లో గుణాత్మక విద్యా బోధన, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, యూనిఫారమ్స్ కుట్టించడం, మధ్యాహ్న భోజనం పర్యవేక్షణ, బాలికలకు టాయిలెట్ల నిర్మాణం, పాఠశాలల్లో పరిశుభ్రత నెలకొల్పేందుకు, ఇతర మరమ్మతుల నిర్వహణలాంటి పనులను ఈ నూతన కమిటీ నిరంతరం పర్యవేక్షణ చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించడానికి ఈ కమిటీ పనిచేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం నూతనంగా చైర్ పర్సన్‌గా ఎన్నికైన సంధ్యను తల్లుల కమిటీ తరపున సన్మానించి, అభినందనలు తెలిపారు.

మేకలమండి పాఠశాలలో ఏర్పాటైన నూతన 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ' సభ్యులు

షాబాజ్‌గూడలో తాగునీటి వాల్వ్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ హేమ, అధికారులు

ఎండా కాలంలో నీటిఎద్దడి రాకుండా చర్యలు

సికింద్రాబాద్, ఏప్రిల్ 13: ఎండాకాలంలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ అన్నారు. శనివారం స్థానికుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ ..డివిజన్ పరిధిలోని షాబాజ్‌గూడలో పర్యటించారు. వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి.. నీటిని సమయానికి సరఫరా చేయాలని ఆదేశించారు .అనంతరం స్థానికులతో మాట్లాడారు..... ఎండాకాలం నీటిని వృథా చేయకూడదని అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు .ఏదైనా సమస్య ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కలీంతో పాటు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ ద్వారా 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ'ల ఏర్పాటును విరమించుకోవాలి..

మారేడుపల్లి తాసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన

మారేడుపల్లి తాసీల్దార్ కార్యాలయం వద్ద ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న తల్లుల సంఘం, పాఠశాల యాజమాన్య కమిటీల సభ్యులు

సికింద్రాబాద్, ఏప్రిల్ 13: మారేడుపల్లి మండల పరిధిలోని పాఠశాల యాజమాన్య కమిటీలు, తల్లుల సంఘం, బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శనివారం అడ్డగుట్టలో సమావేశం ఏర్పాటు చేశారు. తాసీల్దార్ కార్యాలయం వద్ద విద్యాశాఖ ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటును విరమించి, అలాగే..విద్యాశాఖ జారీ చేసిన జీవోను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.. పాఠశాల యాజమాన్య కమిటీలను పటిష్ట పరుచుటకు తాసీల్దార్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో తల్లుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భాగ్యలక్ష్మి , పాఠశాల యాజమాన్య కమిటీ మండల కన్వీనర్ గోపి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... చట్టం 2009లోని సెక్షన్ 21, 22 ద్వారా తల్లిదండ్రులకు పాఠశాల నిర్వహణలో భాగస్వామ్యం కల్పించుటకు దేశంలో ని ప్రతి పాఠశాలలో పాఠశాల యాజమాన్య సంఘాన్ని ఏర్పరచుటకు చట్ట రూపం ఇవ్వడం జరిగిందన్నారు. అయితే.. ప్రస్తుతం ఈ చట్టబద్ధ పాఠశాల యాజమాన్య కమిటీ స్థానంలో పాదుపు ఐక్య సంఘాల అధ్యక్షులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అధ్యక్షులుగా పెట్టి .. పాఠశాల బాలల తల్లిదండ్రులను సభ్యులను చేయడం ద్వారా నిర్ణయాల్లో తల్లిదండ్రుల పాత్ర నిర్వీర్యం అవుతుంది అని అన్నారు. ఇది చట్టాన్ని ఉల్లంఘించడం అవుతుందని అన్నారు. కావునా చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా ఏర్పాటు చేయాలనుకున్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 20009లోని సెక్షన్ 21,22 ప్రకారం పాఠశాల యాజమాన్య క మిటీలకు ఎన్నికలు నిర్వహించి.. వాటిని పటిష్ట పరచాలని కోరారు. ఈ కార్యక్రమం లో బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీనారాయణ, కౌసల్య, సీఆర్‌పీఎఫ్ మండల కన్వీనర్ ప్రవీన్, సభ్యు లు , శోభ, పుష్ప, పృథ్వీరాజ్, పేరెంట్స్ సుల్తానా బేగం, అనిత, నజీమా, మేరీ, భవా నీ , ఎంవీ ఫౌండేషన్ ఆర్గనైజర్లు సువర్ణ, భాగ్య, రెమెడియల్‌లతో పాటు టీచర్స్ లావణ్య, సౌజన్య, క్రాంతి రేఖ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం..

మారేడ్‌పల్లి/ బొల్లారం, ఏప్రిల్ 13: కంటోన్మెంట్ 5,7వవార్డుల్లో శనివారం మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి, కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేశ్‌లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 5వ వార్డు పరిధిలోని మహాత్మాగాంధీనగర్, వాల్మీకినగర్, కాకాగూడ, నాలుగో వార్డులోని పికెట్ లక్ష్మీనగర్, తదితర ప్రాంతాల్లో ఇం టింటికి తిరుగుతూ.. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భరత్, వెంకటేశ్వర్లు, సాయి, శ్యాంసుందర్‌రెడ్డి , వెన్నెల గద్దర్, బలవంత్ రెడ్డి , జయ ప్రకాష్, సంజీవ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులను గెలిపించుకోవాలి

కంటోన్మెంట్, ఏప్రిల్ 13 : ఐక్యమత్యంతో ఉండి.. బీజేపీ పార్టీ నిర్ణయించిన ఇద్దరు అభ్యర్థులను గెలిపించుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదా కేశవరెడ్డి సూచించారు. ఈ మేరకు శనివారం తాడ్‌బండ్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు సంబంధించిన బూత్ ఇన్‌చార్జీలు, వారి బాధ్యతలు ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో ఇటికే దయానంద్, మురళి, మహేశ్, నాగినేని సరిత, పిట్ల నాగేశ్, వెంకటచారితో పాటు పలువురు పాల్గొన్నారు.

మోడీ, అమిత్‌షాలు రంగా బిల్లాలు..

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 13: దేశ రాజధాని ఢిల్లీ గద్దెపై కూర్చున్న ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షాలు రంగా బిల్లాలని రాజ్యసభ సభ్యుడు, సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు అనిల్‌కుమార్ యాదవ్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చిందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధి బూత్ లెవెల్ కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. తార్నాక డివిజన్ లాలాపేటలోని నఫీజ్ గార్డెన్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి ఆయన హాజరయ్యారు.

క్రీడల్లో సత్తా చాటుతున్న సీనియర్ సిటిజన్స్

ఎమ్మెల్యే తల సాని శ్రీనివాస్ యాదవ్.. ఆర్ఆర్‌సీ మైదానంలో 5వ అథ్లెటిక్స్ ఓపెన్ మీట్ కార్యక్రమం

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 13: సికింద్రాబాద్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ (ఆర్ఆర్‌సీ) మైదానంలో శనివారం హెల్తీ సీనియర్ సిటిజన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5వ అథ్లెటిక్స్ ఓపెన్ మీట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తమ వయసును సైతం లెక్క చేయకుండా ఎంతో ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొంటూ సీనియర్ సిటిజన్స్ తమ సత్తాను చాటుతున్నారని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ ఎంతో ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో ఈ పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి పోటీల నిర్వహణ వల్ల వివిధ ప్రాంతాలకు చెందిన సీనియర్ సిటిజన్స్ మధ్య స్నేహభావం పెంపొందుతుందని వివరించారు. ఈ పోటీల నిర్వహణకు ఇప్పటి వరకు తనవంతు సహాయ, సహకారాలు అందిస్తూ వచ్చానని, ఇక ముందు కూడా ఉంటాయని వెల్లడించారు. ఈ పోటీల్లో తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, ఒడిశా, తమిళనాడు, తదితర రాష్ట్రాలకు చెందిన 300 మంది సీనియర్ సిటిజన్స్ హాజరైనట్లు వివరించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెల్తీ సీనియర్ సిటిజన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భగవాన్, జనరల్ సెక్రటరీ బాబు, ఉపాధ్యక్షులు అహ్మద్ అలీ, వేణుగోపాల్, కుమార్ పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

వినోద్ కుమార్(ఫైల్)

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 13: మతిస్థిమితం లేని ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ ఘటన వారసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..వినోద్ కుమార్ ..తన తల్లి శాంతాబాయితో కలిసి పార్సీగుట్టలో నివాసముంటూ..కిమ్స్ ఆస్పత్రిలో హౌస్ కీపింగ్ విభాగంలో పనిచేస్తున్నాడు. కాగా.. అతడికి మతిస్థిమితం సరిగ్గా ఉండకపోవడంతో దానికి సంబంధించిన చికిత్స తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 6న మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయిన వినోద్‌కుమార్ తిరిగి రాలేదు. దీంతో స్థానికంగా, పలు ప్రాంతాల్లో గాలించినా ఇప్పటి వరకు ఆచూకీ లభించలేదు. దీంతో వినోద్ తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో బైశాఖి వేడుకలు..

- ఆకట్టుకున్న సిక్కుల వీరోచిత విన్యాసాలు..
- 'నగర్ కీర్తన్'లో వేలాదిగా పాల్గొన్న సిక్కులు

గురుద్వారాలో ప్రార్థనలు చేస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, తదితరులు

అమీర్‌పేట్, ఏప్రిల్ 13: 325వ ఖల్సా సాజ్‌నా దివస్ (సిక్కు మత వ్యవస్థాపక దినం)ను పురస్కరించుకుని అమీర్‌పేట్‌లోని గురుద్వారా ప్రబంధక్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న బైశాఖి వేడుకలు రెండో రోజు శనివారం ఘనంగా జరిగాయి. వేలాదిగా సిక్కులు నగర నలుమూలల నుంచే కాక పలు రాష్ట్రాల నుంచి విచ్చేసి వేడుకల్లో పాల్గొన్నారు. వేడుకల రెండో రోజున గర్భిణులు కీర్తనలు, గురుగ్రంథ్ పఠనం ఉదయం 5.30 గంటల నుంచే ప్రారంభమయ్యాయి. రాగి జత్తా భాయ్ వీర్‌సింగ్‌జీ హజూరీ తన బృందంతో కలిసి ఆలపించిన కీర్తనలు భక్తులకు విశేషంగా ఆకట్టుకున్నాయి. జ్ఞానీ విశాల్ సింగ్ జీ, భాయ్ గురుప్రీత్ సింగ్ జీ, భాయ్ గుర్జిందర్ సింగ్ జీ కీర్తనలతో గురు గోబింద్ సింగ్ స్టేడియం పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

ఊరేగింపులో గీతాలాపన..

పవిత్రమైన గురుగ్రంథాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన వాహనంపై ఉంచి దానిని అమీర్‌పేట్ గురుద్వారా నుంచి మొదలు గ్రీన్ ల్యాండ్స్, సోమాజిగూడ చౌరస్తా, పంజగుట్ట మీదుగా తిరిగి అమీర్‌పేట్ వరకు తీసుకువచ్చారు. రాత్రి 7.30 గంటలకు ప్రారంభమైన ఈ ఊరేగింపులో సిక్కులు భక్తి శ్రద్ధలతో గీతాలాపన చేస్తూ ముందుకు కదిలారు. నగర కీర్తన్ సందర్భంగా ఎక్కడా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఊరేగింపు దారి పొడవునా భక్తుల కోసం మంచినీరు, షర్బత్‌లను స్థానికులు అందుబాటులో ఉంచారు.

తరలివచ్చిన నాయకులు..

అమీర్‌పేట్ గురుగోబింద్ స్టేడియంలో జరుగుతున్న వైశాఖి వేడుకలకు వివిధ పక్షాలకు చెందిన నాయకులు తరలివచ్చారు. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి పోటీలో ఉన్న బీజేపీ అభ్యర్థి, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్, కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌లు గురుద్వారాలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఖ్ ప్రముఖులు వీరిని సన్మానించారు. వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. సిక్కులతో పాటు ప్రతి ఒక్కరికి బైశాఖి శుభాకాంక్షలు తెలిపారు.

అలరించిన విన్యాసాలు..

వైశాఖి వేడుకల్లో భాగంగా సిక్కులు చేసిన వీరోచిత విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్న పిల్లల నుంచి యువతీ యువకులు, పెద్దల వరకు చేసిన సాహసోపేత విన్యాసాలు చూపరులను కట్టిపడేశాయి. గురుద్వారా ఎదుట గౌరవ వందనంగా తుపాకీ పేల్చడం, పొడవాటి బ్లేడులు, కత్తి డాలు పట్టి యువత చేసిన విన్యాసాలు వేడుకలకు హైలైట్‌గా నిలిచాయి. ఈ వేడుకలను ప్రబంధక్ కమిటీ గురుద్వారా సాహెబ్ అమీర్‌పేట్ అధ్యక్ష, కార్యదర్శులు సర్దార్ దర్శన్‌సింగ్, సర్దార్ సురిందర్‌సింగ్, ఉపాధ్యక్షులు సర్దార్ కుశ్వంత్ సింగ్, సర్దార్ లాహోర్‌సింగ్, చైర్మన్ సర్దార్ అజితేసింగ్‌లు పర్యవేక్షించారు.

PUBLIC NOTICE

It is hereby informed to the General Public that, my clients have entered into Agreement of Sale with **SRI.GATTU RAJENDER KUMAR, S/o G.MURALI MANOHAR** in respect of open land bearing Plot No.92 Survey No.74/6, situated at Balamrai Co-op Housing Society Ltd., Mahendra Hills, East Marredpally, Secunderabad Cantonment, Secunderabad, admeasuring 488.88 Square Yards, equivalent to 408.70 Sq. meters and surrounded by following boundaries; **North:** 30' Wide Road, **South:** Plot No. 99, **East:** Plot No.93, **West:** Plot No.91, thereby paid substantial amount to him for purchase of above said property. In this connection any person/s is/are having any kind of objection, interest, right, claim or title in any manner whatsoever in nature with regard to above mentioned house property or transaction, they may contact in person along with all relevant papers to the undersigned, within **Seven (7) days** from the date of this publication, otherwise it is deemed that no one is having any objection or waived their right / claim if any and my clients will proceed with the sale transaction, thereafter no claim will be entertained in any circumstances.

Sd/- **SRIDHAR LENDALAY, P.LAKSHMAN, T